సంపుటి: 1 | సంచిక: 216 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 06 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

## సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో
# జగన్ విఫలం

ప్రాజెక్టులకు 15 శాతం నిధులు కేటాయించాలి
పోలవరం పూర్తికి ఢిల్లీకి ప్రతినిధుల బృందం
నీటి పారుదల ప్రాజెక్టులపై సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశం

**విజయవాడ మార్చ్ 5 (యదార్థవాది):** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పడకేశాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరితో వాటినిగాలికొదిలేశాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా సీఎం వైఎస్ జగన్ మేల్కొని రాబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో సాగునీటి ప్రాజెక్టులకు 15శాతం నిధులు కేటాయించాలని, కేంద్రంపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలు రానున్న దృష్ట్యా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులు-బడ్జెట్ కేటాయింపులపై ఆదివారం విజయవాడ దాసరి భవన్ లో సీపీఐ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. దీనికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, ఇరిగేషన్ రంగ నిపుణులు హాజరై సాగునీటి ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చేస్తున్న మోసపూరిత విధానాల్ని ఎండగట్టారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ మాట్లాడుతూ నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై సీపీఐ రాష్ట్ర నాయకత్వ బృందం ఈనెల 13 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను పరిశీలించిందని గుర్తు చేశారు. ఆయా ప్రాజెక్టులలో జరిగిన పనులు, ఇంకా చేపట్టాల్సినవి, నిర్వాసితులసమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, సాచివేత ధోరణి తదితర సమస్యలు తమ బృందం దృష్టికి వచ్చాయని వివరించారు.సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్రంతోపాటు కేంద్రమూ తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. దీంతో పోలవరంపై ఢిల్లీకి ప్రతినిధుల బృందం వెళ్లి, అక్కడ కూడా కేంద్రంపై ఐక్యంగా ఒత్తిడి తేవాలని నొక్కిచెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి పదేపదే అన్యాయం చేస్తున్నాయని, సాగునీటి రంగంపై తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నాయని మండిపడ్డారు. మాజీ మంత్రి, తెలుగుదేశం నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మంచి నదుల సమ్మేళనమని అభివర్ణించారు. వంశధార, నాగావళి మిగతా 2లో..




## ప్రతిపక్షాలపై సీఎం జగన్
# అరాచకం

విపక్షాలపై జగన్ ప్రవర్తనా తీరు అత్యంత దారుణం: చంద్రబాబు



**విజయవాడ మార్చ్ 5 (యదార్థవాది)** ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎవరు ప్రశ్నించినా అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రావణ కాష్ఠ పరిస్థితులు ఏర్పడిన లీగల్ సెల్ అందుకు ధీటుగా పనిచేస్తోందని వెల్లడించారు. ఎన్టీఆర్ భవన్ సమీపంలోని సీకే కన్వెన్షన్ హాల్‌లో చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి లేదని చంద్రబాబు ఈ సదస్సులో అన్నారు. వైసీపీ అరాచకాలతో బతకలేమంటూ ప్రజలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని మిగతా 2లో..

## భారీ ఉద్యమాలు చేస్తాం

ఆ తర్వాత మీదే బాధ్యత... కేసీఆర్ కు బండి లేఖ

**హైదరాబాద్ మార్చ్ 5 (యదార్థవాది)** భారీ ఉద్యమాలు చేస్తాం ఆ తర్వాత మీదే బాధ్యత: సీఎం కేసీఆర్ కు బండి సంజయ్ లేఖ ప్రభుత్వానికి కొన్నినెలలు మాత్రమే గడువు మిగిలుందన్న సంజయ్ప్రజలను దారుణంగా మోసం చేశారని వెల్లడి ఇచ్చిన హామీలపై కార్యాచరణ రూపొందించాలని డిమాండ్తెలంగాణ సీఎం కేసీఆర్ కు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంకా కొన్ని నెలలు మాత్రమే గడువు మిగిలుందని, అయినా హామీలను అమలు చేయకపోవడం ప్రజలను దారుణంగా మోసగించడమేనని విమర్శించారు. మార్చి 9న జరిగే క్యాబినెట్ సమావేశంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఓ కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే హామీల మిగతా 2లో..

## మెడికో ప్రీతిది హత్యే!

ప్రీతి తల్లిదండ్రులను పరామర్శించిన బండి సంజయ్
న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ



**వరంగల్, మార్చ్ 5 (యదార్థవాది) :** మెడికో ప్రీతిది ఆత్మహత్య కాదు.. హత్యేనని ఆత్మహత్య చేసుకునేంత పిరికిది ప్రీతి కాదని.. ఒకవేళ ఆత్మహత్య అని ప్రభుత్వం భావిస్తే అందుకు సంబంధించిన ఆధారాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సిట్టింగ్ జడ్జీతో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. తప్పు లేకపోతే ప్రీతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో ఎందుకు మిగతా 2లో..

## ఎంపీ అవినాశ్‌కు మరోసారి
# సీబీఐ నోటీసులు



నేడు విచారణకు రావాలని పిలుపు
ఈరోజు రాలేనన్న ఎంపీ..
రావాల్సిందేనని ఆదేశం

2లో..

## దర్యాప్తు సంస్థలపై
# ప్రధానికి ఫిర్యాదు

మోడీకి ప్రతిపక్ష నేతల బహిరంగ లేఖ

**హైదరాబాద్ మార్చ్ 5 (యదార్థవాది)** సీబీఐ, ఈడీని ఉపయోగించి ప్రతిపక్ష నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపణ గవర్నర్లతో బీజేపీయేతర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన సంతకం చేసిన ;కేసీఆర్, కేజ్రీవాల్, మమతా బెనర్జీ తదితరులు. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేసి తమ నాయకులను కేసుల్లో ఇరికించారని ఆరోపిస్తూ, తొమ్మిది మంది ప్రతిపక్ష నాయకులు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు, బీజేపీలో చేరిన అవినీతి రాజకీయ నాయకులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా 9 మంది ప్రతిపక్ష నేతలు ఈ లేఖపై సంతకం చేశారు. ప్రతిపక్ష నేతలపై కేంద్ర సంస్థల దుర్వినియోగం, రాష్ట్ర ప్రభుత్వాలపై గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్ల మిగతా 2లో..

## భారత్‌లో ప్రశ్నించిన
# వారిపై దాడులు



బీబీసీ పరిస్థితే ఉదాహరణ..
లండన్‌లోని ఇండియన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ మీటింగ్‌లో రాహుల్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ మార్చ్ 5 (యదార్థవాది)** బ్రిటన్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై మరోసారి ధ్వజమెత్తారు. లండన్ లో ఆయన ఇండియన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ లో కొత్త సిద్ధాంతం అమలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరిస్తున్నారని, వారిపై దాడులు చేస్తున్నారని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రభుత్వానికి మిగతా 2లో..

## తెలంగాణ ఇచ్చినం.. మాకు
# ఒక్క చాన్స్ ఇవ్వండి

పాదయాత్రలో రేవంత్‌రెడ్డి
బీఆర్ఎస్ మంత్రులు సన్నాసులు
కేసీఆర్ ఫ్యామిలీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని కూడా వదలడం లేదంటూ విమర్శ



**వరంగల్, మార్చ్ 5 (యదార్థవాది) :** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తెచ్చిన పార్టీకి రెండు సార్లు అధికారం ఇచ్చారని, తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మంత్రులు సన్నాసులు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులు గంగుల, ఎర్రబెల్లి పేర్లు చెబితే తలెత్తుకోలేని పరిస్థితి అని విమర్శించారు. కేసీఆర్ ఫ్యామిలీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని కూడా వదలడంలేదని అన్నారు. వేల కోట్లు ఉన్న మీరు పేదల సొమ్ము కూడా తింటారా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఇవాళ కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ తో కలిసి వేములవాడ రాజన్నను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెళ్లయిన ఆడపిల్లలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వడం లేదని ఆరోపించారు. మిడ్ మానేరు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ను గెలిపించి బీఆర్ఎస్ సర్కారుకు బుద్ధి చెప్పాలని అన్నారు.

అధినేత శరద్ పవార్, శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే కేంద్ర సంస్థల దుర్వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ హయాంలో 2014 నుంచి కేసు నమోదు చేసిన, అరెస్టు చేసిన, దాడి చేసిన, దర్యాప్తు సంస్థల విచారణ ఎదుర్కొంటున్న చాలా మంది రాజకీయ నాయకులు ప్రతిపక్షాలకు చెందినవారని వారు చెప్పారు. అదే సమయంలో బీజేపీలో చేరిన ఇతర పార్టీల నాయకుల కేసులపై మాత్రం దర్యాప్తు సంస్థలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయని పేర్కొన్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ , టీఎంసీ మాజీ నేత సువేందు అధికారి, ముకుల్ రాయ్, మహారాష్ట్రకు చెందిన శ్రీ నారాయణ్ రాణే తదితరుల పేర్లు ప్రస్తావించారు. ఇక, గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్ర పాలనకు విఘాతం కలిగిస్తున్నాయని ఆరోపించారు. తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, పంజాబ్, తెలంగాణ గవర్నర్లు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ బీజేపీయేతర ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ దర్యాప్తు సంస్థల నిష్పక్షపాతంపై ప్రశ్నలు లేవనెత్తారు. బీహార్ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ చైర్‌పర్సన్ తేజస్వీ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ప్రతిపక్ష నేతలపై కేంద్ర ప్రభుత్వ దాడులను వ్యతిరేకించారు.

స్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో తెలుగుదేశం శ్రేణులపై నమోదు చేసిన అక్రమ కేసులపై సదస్సులో చర్చించారు. లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రభుత్వ అడ్డంకులను సమావేశంలో గుర్తు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అనుసరించవలసిన విధానాలపై సమీక్షించారు. వైసీపీ నేతల దాడుల్లో బాధిత కుటుంబాలు పడ్డ ఇబ్బందులను వారు సదస్సులో వివరించారు. అంతేకాకుండా లీగల్ సెల్ అందించిన సాయాన్ని బాధితులు గుర్తు చేసుకున్నారు. డ్రైవర్ కాష్టకు చేరిందని మండిపడ్డారు. ఒక్క విశాఖలోనే 40వేల కోట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మెడపై కత్తిపెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారని, ఇలాంటి పరిస్థితిలో పెట్టుబడులు ఎక్కడ నుంచి వస్తాయని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కూడా జగన్‌మోహన్ రెడ్డి లాంటి వ్యక్తే ఉంటే ప్రజలకు భవిష్యత్తు ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారుల్ని బోనెక్కించకుండా వదలనని ఆయన హెచ్చరించారు. అన్ని శక్తులు కూడగట్టుకుని చేసే పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలోనే అత్యంత అవినీతి పరుడైన జగన్‌మో ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు తనపై ఏమైనా కేసులున్నాయా అని, డీజీపీకి లేఖ రాయాల్సిన పరిస్థితి నెలకొందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఇంతక ముందు తనపై ఎలాంటి కేసులు లేవని.. తనపై కేసులు పెట్టేందుకు ఎవరూ సాహసించలేదన్నారు. ఇప్పుడు తనపై ఎన్ని కేసులున్నాయో తెలియదని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో 175నియోజకవర్గాల్లో తెలుగుదేశం అభ్యర్థులకు లీగల్ సెల్ సహకారం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను న్యాయవాదులు సవాల్‌గా తీసుకుని అక్రమాలను అరికట్టాలని కోరారు. పెట్టుబడి పెట్టడానికి ఒక్క రూపాయి రాలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి లాయర్ల అవసరం ఉందని, అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ లీగల్ సెల్ లాయర్ల సేవలు వినియోగించుకుంటామని తెలిపారు.సుప్రీం కోర్టు పరిధిలోనున్న అమరావతి అంశంపై జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలు.. సైకో తనమేనని ధ్వజమెత్తారు. ఓ సారి జైలుకు పోయి వచ్చారు కాబట్టే.. లెక్కలేనితనంతో ఎన్ని ఉల్లంఘనలైనా చేస్తారని దుయ్యబట్టారు. ఎన్ని కేసులు పెట్టిన జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడటం ఆపరని మండిపడ్డారు. దీనిపై కోర్టు ధిక్కరణ కేసు పరిశీలిస్తున్నామన్నారు.

## తొర్రూరులో ఘనంగా
# మహిళా దినోత్సవం



తొర్రూరు,మార్చి 5 (యదార్థవాది): సిఎం కెసిఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ వచ్చింది. మహిళల సాధికారత కోసం సిఎం కెసిఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారు. మహిళా దినోత్సవ కానుకగా రాష్ట్రంలో మహిళా ఆరోగ్య పథకాన్ని తెస్తున్నారు. అభయ హస్తం నిధులను మహిళలకే మిత్తీతో సహా వాపస్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అభయ హస్తం మహిళల్లో అర్హులైన వాళ్ళందరికీ పెన్షన్లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబ◌ూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూరు పట్టణ కేంద్రంలో ఎర్రబెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో ఆ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అధ్యక్షతన మందస్తుగా ఘనంగా మహిళా కేంద్రాల్లో మొదలై, మొత్తం 1200 ఆరోగ్య కేంద్రాలకు విస్తరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని డీఎం అండ్ హెచ్ఓ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్యాధికారి నారాయణ రావు, సైకాలజిస్ట్ డాక్టర్ హస్న , డాక్టర్ కీర్తి పల్మనాలజిస్ట్ , టీ ఎక్స్ హాస్పిటల్ అడ్మిట్ స్టేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ మంజుల వాణి, పబ్లిక్ హెల్త్ నర్స్ కరుణాదేవి, కమిటీ హెల్త్ ఆఫీసర్ గంగాధర్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ భోగ ప్రకాష్, గండయ్య, ప్రమీల, శివప్రసాద్ సుదర్శన్ మహిళ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెడికో ప్రీతిది హత్యే






మొదటిపేజీ తరువాయి..
విచారణ జరిపించడం లేదని ప్రశ్నించారు. జనగామ జిల్లా కొడకండ్ల మండలం గిర్నితండాలో ప్రీతి తల్లిదండ్రులను బండి సంజయ్ పరామర్శించారు. బండి సంజయ్ ముందు ప్రీతి తల్లిదండ్రులు నరేందర్, శారద తమ గోడును వెల్లబోసుకున్నారు. న్యాయం జరగాలంటే సిట్టింగ్ జడ్జితోనే విచారణ జరిపించేలా చూడాలని సంజయ్‌ని ప్రీతి తండ్రి కోరారు. న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాడుతుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రీతి ఘటనపై ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రీతి విషయాన్ని డైవర్ట్ చేసేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. ప్రీతి మృతికి కారకులైన వారందరికీ కఠిన శిక్ష పడే వరకు బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఎంజీఎం ఆసుపత్రిలోనే ప్రీతి చనిపోయిందని.. డెడ్ బాడీని నిమ్స్ తరలించి ట్రీట్ మెంట్ చేస్తున్నట్లు డ్రామాలాడారని విమర్శించారు. సైఫ్‌ను కాపాడేందుకే కేసీఆర్ ప్రభుత్వం డ్రామాలాడుతుందని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేదాకా న్యాయ పోరాటం చేస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా రేపు మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటలపాటు దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. బండి సంజయ్ రాకతో బీఆర్ఎస్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రీతి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. అడ్డుకునే ప్రయత్నం చేయగా బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల జోక్యంతో ఆందోళన సద్దుమణిగింది.





## భారీ ఉద్యమాలు చేస్తాం

మొదటిపేజీ తరువాయి..
అమలు కోసం ప్రజలతో కలిసి తెలంగాణ బీజేపీ భారీ ఉద్యమాలు చేపడుతుందని, జరగబోయే పరిణామాలకు రాష్ట్ర సర్కారుదే బాధ్యత అని బండి సంజయ్ హెచ్చరించారు. "బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఉద్యోగుల సమస్యలేవీ పరిష్కారం కావడంలేదు. తక్షణమే పీఆర్సీ ఏర్పాటు చేయాలి. పెరిగిన వేతనాలు జులై 1 నుంచి చెల్లించేలా చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు.

## ఎంపీ అవినాశ్‌కు మరోసారి
# సీబీఐ నోటీసులు

అమరావతి మార్చి 5(యదార్థవాది) ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ దివంగత నేత వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అధికార పార్టీ ఎంపీ అవినాశ్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే! ఈ కేసు విచారిస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) అధికారులు ఇప్పటికే ఆయనను రెండుసార్లు విచారించారు. తాజాగా మరోమారు విచారణకు రావాలంటూ అధికారులు నోటీసులు పంపించారు. ఈ నెల 6 న (సోమవారం) హైదరాబాద్ లోని సీబీఐ కార్యాలయంలో హాజరు కావాలని కోరారు. ఈమేరకు శనివారం రాత్రి పులివెందులలోని ఎంపీ నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు.. ఈ నోటీసులు అందజేశారు. అయితే, సోమవారం విచారణకు రాలేనంటూ ఎంపీ అవినాశ్ రెడ్డి అధికారులకు తెలిపారు. మరో తేదీ సూచించాలని కోరగా.. అధికారులు ససేమిరా అన్నారు. సోమవారం తప్పకుండా విచారణకు హాజరుకావాల్సిందేనని స్పష్టం చేశారు. ఎంపీ అవినాశ్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి సీబీఐ అధికారులు మరోమారు నోటీసులు అందజేశారు. సోమవారం (ఈ నెల 6న) కడపలో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో సూచించారు. భాస్కర్ రెడ్డికి ఇంతకు ముందు జారీ చేసిన నోటీసులలో ఈ నెల 12న విచారణకు రావాలని కోరగా.. తాజా నోటీసులలో మాత్రం ఈ నెల 6న తప్పకుండా విచారణకు రావాలని సూచించారు.



రాష్ట్ర ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రిటైర్డ్ అసిస్టెంట్ మేనేజర్ ధరణికోట సంపత్, రాష్ట్ర బ్రేవరేజెస్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు గాలి సత్యానారాయణ గంగపుత్ర, రాష్ట్ర బ్రేవరేజెస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ స్టోర్స్ ఆఫీసర్ డేవిడ్ క్రిస్టోఫర్ లను సన్మానిస్తున్న ఆల్ ఇండియా కన్జూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ అధికార ప్రతినిధి ఎం. ఐజాక్ రాజ్
- హైదరాబాద్,మార్చ్ 5 (యదార్థవాది)

# ..నిర్మాణంలో జగన్ విఫలం

మొదటిపేజీ తరువాయి..
నదుల అనుసంధానం, పోలవరం డయాఫ్రమ్ వాల్ ను జగన్ సర్కారు నిర్లక్ష్యం చేసిందన్నారు. . తుంగభద్ర డ్యామ్-అప్పర్ తుంగ ప్రమాదం, కృష్ణానదిపై ఉన్న గాలేరు-నగరి సుజల స్రవంతి, తెలుగు గంగ, హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం, వంశధార, తోటపల్లి, తారకరామ తీర్థ తదితర ప్రాజెక్టులను పరిశీలించి అనేక సమస్యలను గుర్తించామన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై దశలవారీ పోరాటాలు చేయాలన్నారు.కాంగ్రెస్ నాయకులు ఎస్.తులసిరెడ్డి మాట్లాడుతూ గోదావరి నదీ పరివాహక ప్రాజెక్టులు, కృష్ణానది పరివాహక ప్రాజెక్టులస్థితిగతులపై ఆయన రేఖాంశాలతో సహా సమగ్రంగా వివరించారు. సీఎం జగన్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదని మండిపడ్డారు. అన్నమయ్య, ఫించా ప్రాజెక్టులు నిర్వహణా లోపం వల్లనే కొట్టుకు పోయాయని వివరించారు. గత ప్రభుత్వాలు బడ్జెట్లలో 15 నుంచి 17 శాతం సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించగా, జగన్ ప్రభుత్వం మాత్రం కేవలం 5 శాతంలోపే కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, అక్కినేని వనజ, జి. ఈశ్వరయ్య, డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. రవీంద్రనాథ్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, కార్యదర్శులు మల్నీడు యలమందరావు, పి.జమలయ్య, ఎన్టీఆర్, ప్రకాశంజిల్లా సీపీఐ కార్యదర్శులు సిహెచ్.కోటేశ్వరావు, డీఎల్ నారాయణ, నాయకులు అక్కినేని చంద్రారావు, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు గుర్నాథం, లోక్ సత్తా నాయకులు బి. బాజ్జీ, వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతాంగ నేతలు, విశ్లేషకులు హాజరయ్యారు. తొలుత ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. చంద్రానాయక్ అభ్యుదయ గీతాలను ఆలపించారు. దాసరిభవన్లో సాగునీటి రంగ ప్రాజెక్టుల స్థితిగతులపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను నేతలు తిలకించారు.








## భారత్ లో ప్రశ్నించిన
# వారిపై దాడులు

మొదటిపేజీ తరువాయి..
అనుకూలంగా నడుచుకోకపోతే ఇలాగే జరుగుతుందని, బీబీసీకి ఎదురైన పరిస్థితి కూడా ఆ కోవలోకే వస్తుందని వివరించారు. గత 9 ఏళ్లుగా భారత్ లో ఉన్న పరిస్థితి ఇదేనని స్పష్టం చేశారు. భారత్ లోని దళితులు, బలహీన సామాజిక వర్గాల ప్రజలు నోరెత్తకూడదని బీజేపీ భావిస్తోందని, దేశ సంపదనంతా నలుగురైదుగురికి పంచాలని ప్రయత్నిస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కొన్ని రోజుల కిందట కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ప్రసంగం సందర్భంగానూ రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. భారత్ లో మైనారిటీలను ద్వితీయశ్రేణి పౌరుల్లా చూస్తున్నారని విమర్శించారు.



## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..
### ప్రచార పత్రాలు ఆవిష్కరించిన దేవదాయ శాఖ అధికారులు..
### ఈ నెల 7న.. సంత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కారేపల్లి, మార్చి 5 (యదార్థవాది) :** ఈనెల 7వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ అధికారులు శేషయ్య, పగడాల మోహనృష్ణ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కారేపల్లి సంత ప్రాంగణంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని మండలంలో ప్రజలంతా తిలకించేందుకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రచార పత్రాలను ఆదివారం ఆవిష్కరించారు.

అరకు వ్యాలీ, మార్చి 5 (యదార్థవాది): అల్లూరి జిల్లా హుక్కుంపేట మండలంలో అరకు పిఆర్వోలుగా పనిచేస్తున్న నలుగురు సభ్యులు ఆదివారం గిరిజన ప్రాంతాల్లో పర్యటించారు. అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి అనిల్ నిరుకొండ హాస్పటల్లో ఉచిత వైద్యం కోసం పంపించారు.ఏజెన్సీలో 11 మండలాల్లో అన్ని గ్రామాలకు వెళ్లి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి 30 నుండి 50 మంది రోగులను వైద్యశాలకు తీసుకెళు తున్నారు.

## గృహ సారధులు.. సమర్ధవంతంగా పనిచేయాలి



గజపతినగరం, మార్చి 5 (యదార్థవాది) : గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య ఆదివారం గజపతినగరం మండలంలోని సీతాపురం పిడిశీల, కాలం రాజుపేట దూల పాలెం,పాత శ్రీరంగరాజపురం ఎం.వెంకటాపురం గ్రామాల్లో గృహసారథులు సచివాలయ కన్వీనర్లతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేయడంతో పాటు వైసీపీ అభ్యర్థుల విజయం సాధించేలా కీలకపాత్ర పోషించాలన్నారు. సమావేశంలో గజపతినగరం జడ్పిటిసి గార తౌడు ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాల నాయుడు,వైసిపి నాయకులు,బెల్లాన త్రినాధరావు గేదల ఈశ్వరరావు, గేదెల జగదీష్ పాండ్రంకి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం కృషితో ఎదగడం అభినందనీయం



గుంటి రవిని అభినందించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

బోయినిపల్లి, మార్చి 5 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి రవి గత కొన్నేళ్ల క్రితం దుబాయ్‌కి జీవనోపాధి నిమిత్తం వెళ్ళాడు. రూపాయి రూపాయి కూడబెట్టి స్వయంకృషితో ఎదిగి దుబాయ్‌లోని బార్ దుబాయ్ ప్రాంతంలో రవి గుంటి టెక్నికల్ సర్వీసెస్ సెంటర్ (సాంకేతిక సేవా కేంద్రం)ను ఏర్పాటు చేయగా,ఏదో ఇతర పనుల నిమిత్తం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ దుబాయ్ వచ్చారని తెలుసుకున్న రవి ఎంపీ అరవింద్ ను కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించగా వెంటనే నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ విచ్చేసి ఆదివారం కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ఒక భారతీయుడు,తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంతానికి చెందిన గుంటి రవి స్వదేశం,స్వరాష్ట్రాన్ని వదిలి పైసా పైసా కూడగట్టుకొని స్వయంకృషితో ఎదిగి, పది మందికి ఉపాధి కల్పించడం హర్షణీయమని,గుంటి రవి ని మిగతా వారందరూ స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారని గుంటి రవి ఆదివారం సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపారు.

వచ్చినా నారాయణఖేడ్ లో గడీల పాలన అంతమై బిజెపి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప జోష్యం చెప్పారు. నారాయణఖేడ్ లో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎమ్మెల్యే పై సంగప్ప ఫైర్ అయ్యారు.స్థానిక ఎమ్మెల్యే బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారుఇటీవల తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎమ్మెల్యే తప్పించుకుం టున్నాడని సంగప్ప పేర్కొన్నారు.బసవేశ్వర ఎత్తిపోతల పథకానికి ఈసారి రాష్ట్ర బడ్జెట్లో డబ్బులు ఎన్ని కేటాయించారు అని సంగప్ప ప్రశ్నించారు. మంజీరా పై ఉన్న ఆరు లిఫ్టులు ఎందుకు రిపేర్ చేయట్లేదు? గ్రామాలకు దెబ్బతిన్న రోడ్లపై చెప్పులు లేకుండా నడవగలరా?అని తాను వేసిన సవాళ్లు స్వీకరించకుండా ఎమ్మెల్యే తోక ముడిచారని సంగప్ప అన్నారు. అవగాహన లేకుండా కేంద్ర ప్రభుత్వంపై ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.కేంద్రం నిధులు రాకపోతే గ్రామాల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని అని చెప్పారు. 14వ ఫైనాన్స్ కమిషన్ నిధుల గురించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి ఒక్క పైసా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.పట్టణంలోని ఆక్సిజన్ పార్క్ శామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ కింద ఏర్పాటు చేసిందని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఎన్ని నిర్మించారని ప్రశ్నించారు. పట్టణంలోని అతి కొద్ది ఇల్లు లబ్ధిదారులకు ఎందుకు పంచట్లేదని సంగప్ప ప్రశ్నించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు టిఆర్ఎస్ కి బుద్ధి చెప్పి బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ప్రెస్ మీట్ లో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుధాకర్, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, సీనియర్ నేత సాయిరాం రమేష్ యాదవ్, ర్యాలమడుగు రామకృష్ణ, రాజు,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడం దాచుకోవడం.. పీర్జాదిగూడలో పాలకవర్గం తీరు

### పీర్జాదిగూడలో కాంగ్రెస్ నేతల పాదయాత్ర



బొడప్పల్, మార్చి 5 (యదార్థవాది): తెలంగాణ పిసిసి ఆదేశాల మేరకు ప్రజా సమస్యలపై ప్రభుత్వం పై పోరుబాటపడుతూ నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మేడ్చల్ నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐలేష్ యాదవ్, ఆధ్వర్యంలో తలపెట్టిన మూడవ విడత పాదయాత్రలో భాగంగా ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 8వ డివిజన్లోని బిబి సాహెబ్ మక్తాలో ప్రారంభమైన యాత్రను టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో దోచుకోవడం - దాచుకోవడం అనే తీరుగా తయారైంది పాలకవర్గం తీరు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడ్చల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మొహమ్మద్ షఫీ యుద్దీన్, ఎస్సీ సెల్ బి బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, జంగాచారీ,నాదం గౌడ్, పవన్ గౌడ్, ముదిగొండ రమేష్,మజర్, నాగేష్,మోహన్,నాగరాజు, సురేందర్ రెడ్డి,సింగం లక్ష్మణ్, విజేందర్ రెడ్డి, సాయిరాం రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కమ్యూనిస్టు కార్యాలయాలు..

## ప్రజలకు భరోసా కల్పించే కేంద్రాలు

### రజబ్ అలి భవన్ నిర్మాణానికి శంకుస్థాపన



కొత్తగూడెం, మార్చి 5 (యదార్థవాది): వందేళ్ళుగా ప్రజలకు ఎనలేని సేవలందిస్తూ కమ్యూనిస్టు కార్యాలయాలు ప్రజలకు భరోసా కల్పించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.చుంచుపల్లి మండల పరిధిలోని బాబూక్యాంపు ఏరియా మెయిన్ రోడ్డులో నూతనంగా నిర్మించనున్న 'రజబ్ అలిభవన్' నిర్మాణానికి ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ, కమ్యూనిస్టు పార్టీకి, కమ్యూనిస్టు ఉద్యమాలకు వందేళ్ళకుపైగా చరిత్ర ఉందని, ఎందరో తాగదనులు నిర్మించిన కమ్యూనిస్టు పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన భాధ్యత నేటితరం నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. నూతనంగా నిర్మిస్తున్న రజబ్ అలి భవన్ తో ప్రజలకు మరింత సేవలు అందుతాయన్నారు. మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకన్న, వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు వి.పూర్ణ, జమలయ్య, బానోతు గోవిందు, బాదావత్ సుగుణ, సిహెచ్. మాదవరావు, బాగం మహేశ్వర్రావు, బాగం మాదవరావు, గుండు శ్రీను, మహేష్, వనమా శ్రీలక్ష్మి, కొండ ప్రసాద్, వడ్డెర శ్రీను, బాదావత్ రాంజి, భూక్యా శ్రీనివాస్, మార్చర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్,ఎం. కిషన్ రావు, వర్ధనావు,బాగం కృష్ణ, కష్ణయ్య, రాజేందర్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్రావు, ఉదయ్, భద్రం, మధు, రామారావు, సాంబయ్య, సిహెచ్. నాగయ్య, గడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ రేట్లు తగ్గించాలి

### సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి ఎం డి గౌస్




మణుగూరు, మార్చి 5 (యదార్థవాది) కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ రేట్లను తక్షణమే తగ్గించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మణుగూరు,అశ్వాపురం సంయుక్త మండలాల కార్యదర్శి ఎండి గౌస్ డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరులో ఈ మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలు మాత్రమే ఉండేదని కానీ నేడు అది 1200 రూపాయలకు చేరుకుందని తెలిపారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వరుసగా ప్రజలపై ధరల భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల పట్ల స్వామి భక్తిని ప్రదర్శిస్తూ ఫాసిస్టు పాలన సాగిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి నిజంగా పేద ప్రజలపై ప్రేమ ఉంటే తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవి,రాంబాబు,ప్రేమ్ కుమార్, రేణుక, లక్ష్మి, శ్రీలక్ష్మి, శ్రీలత,ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

బోయినిపల్లి, మార్చి 5 (యదార్థవాది): మహారాష్ట్రలోని మాహెూర్ రేణుకామాత శక్తి పీఠాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆదివారం సందర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించి,మాహెూర్ రేణుకామాతను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదాలను అందించారు. అమ్మవారినిదర్శించుకున్న వారిలోఎమ్మెల్యే తో పాటుగా బీఆర్ఎస్ పార్టీమల్యాల మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, చింతపంటి యాదయ్య,పూదూరి మల్లేశం, మారంపల్లి నారాయణ, ఆగంతం వంశీ,బూత్కూరి సురేష్,అంజయ్య, తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ టీపిలోకి మహిళల చేరికలు



బోయినిపల్లి, మార్చి 5 (యదార్థవాది): చొప్పదండి నియోజకవర్గం వైయస్సార్ తెలంగాణ పార్టీ సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది మహిళలు వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అవలంభిస్తున్న విధివిధానాలపై ఆకర్షితులై పార్టీలో చేరగా వారికి వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మహానేత వైయస్సార్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ బోనాల అనంతరం షర్మిలా రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో కమిటీల నిర్మాణం,ఇతర పార్టీల నుండి చేరికలు, బూత్ కమిటీ స్థాయి నిర్మాణాలను మార్చి 31 లోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి తడగొండ సత్యరాజ్ వర్మ,మహిళా విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాదె స్రవంతి-శ్రీనివాస్, చొప్పదండి మునిసిపల్ శాఖ అధ్యక్షులు గుర్రం మధుకర్ రెడ్డి, పార్టీ నాయకులు పల్లెల రాజమౌళి, నేరెళ్ల స్వామి, గాదె శ్రీనివాస్,నాగయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ



మేడ్చల్, మార్చి 2 (యదార్థవాది): దేశంలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో పాలిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు సల్ల వెంకటేష్ యాదవ్ అన్నారు. డబిల్ పూర్ గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో సామాన్య ప్రజలు నిత్యావసర సరుకులు కొనలేని విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను విపరీతంగా పెంచి సామాన్యులకు భారంగా మార్చాయని ఎద్దేవా చేశారు. సామాన్యుడు కొనలేని పరిస్థితికి ఈ ప్రభుత్వాలు తెచ్చాయని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ తెలంగాణలో సామాన్యుడు బ్రతికి బట్ట కట్టే పరిస్థితి కేసీఆర్ ప్రభుత్వ హయంలో లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్రంలోబీజేపీని రాష్ట్రంలో బీఆర్ఎస్ ని ఓడించాలన్నారు సామాన్య ప్రజలకు మంచి రోజులు రావాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి సాయం



చిలకలూరిపేట, మార్చి 5 (యదార్థవాది): ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ధనలక్ష్మి కంపెనీలో కార్ డ్రైవర్ గా పనిచేస్తున్న డి.కుమార్ కుమారుడు డి.సాయి కిరణ్ తిరుమల ఇంజనీర్ కళాశాలలో బి. టెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. సాంకేతిక సమస్య వలన ఫీస్ రీ ఎంబెర్స్మెంట్ రాని కారణముగా కాలేజీ ఫీస్ నిమిత్తం సాయి కిరణ్ కు జాన్ సైదా 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.రత్నారెడ్డి, మానుకొండ శేషిరెడ్డి, నకరికంటి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ అర్హత పరీక్షలు



తాండూరు, మార్చి 5 (యదార్థవాది) : తాండూరు పట్టణ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కోకట్ పాఠశాలలోసి ఓ ఈ ఇంటర్మీడియట్ అర్హత పరీక్ష నిర్వహించగా ప్రశాంతంగా కొనసాగాయని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, 459 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని వారు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

# కనుమరుగు అవ్వనున్న వ్యవసాయ భూములు

- వ్యవసాయాన్ని మూడు ముక్కలు చేస్తున్న రియల్ తందా
- వ్యవసాయ భూముల్లో వేల ఎకరాలలో వెంచర్లు
- పట్టణాల నుండి పల్లెల వరకు పాకిన రియల్ దందా



మెదక్, మార్చ్ 5 (యదార్థవాది): గ్రామాలలో పచ్చని పైరులు పెరిగే చోట ప్రమాదకర పరిస్థితుల్లో రైతుల జీవన మనుగడ..పంట పొలాలతో పచ్చగా కళకళలాడాల్సిన భూములు రియల్ ఎస్టేట్ దందాకు అడ్డాలుగా మారుతున్నాయి. ఎక్కడికక్కడ వెంచర్లు వెలుస్తున్నాయి. గుంటలు, గజాలు లెక్క వాటిని వ్యాపారులు అమ్మేస్తున్నారు. దీంతో నానాటికీ వ్యవసాయ భూములు తగ్గిపోతున్నాయి. గడిచిన ఐదేండ్లలోనే దాదాపు జిల్లాలో కొన్ని వేల ఎకరాల వ్యవసాయ భూములు. రియల్ వెంచర్లుగా మారిపోయాయి. ఒకప్పుడు హైవేలకు పరిమితమైన వెంచర్లు.. ఇప్పుడు మారుమూల గ్రామాల్లో రోడ్డుకు అనుకుని ఉన్న భూములకూ విస్తరించాయి. ప్రభుత్వం నుంచి ఏదైనా ఇండస్ట్రియల్ పార్క్ ప్రకటిస్తే ఆయా ఏరియా పరిధిలోని వ్యవసాయ భూముల్లో కొనుగోళ్లు, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇక, ధరణి అమల్లోకి వచ్చిన గత మూడేండ్లలోనే వేల ఎకరాల సాగు భూములు చేతులు మారాయి. దీంతో ప్రభుత్వానికి కూడా కోట్లల్లో ఆదాయం సమకూరింది. భూముల్లో పంట వేయకపోయినా, ప్లాట్లుగా హద్దులు పాతుకున్నప్పటికీ రైతు బంధు, రైతుబీమా కోసం వాటిని వ్యవసాయ భూములుగానే చూపెడుతున్నారు. జిల్లాలో 5 లక్షల 83 వేల ఏకరాలు మాత్రమే సాగులో ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. గడిచిన ఐదు ఏళ్లలో వ్యవసాయ భూములు 20 శాతానికి పైగా వెంచర్లు, గుంటలు బిట్లుగా మారాయి.ఆన్ లైన్ ధరణి వెబ్ సైట్ లో గుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ గజాల్లో కొలిచి హద్దులు గీసుకుంటున్నారు. గుంటల్లో కొనుగోలు నాలాగా మార్చని వైనం : వ్యవసాయ భూములకు ప్రభుత్వం నుంచి రైతుబంధు, రైతుబీమా వంటివి. వాటిని ప్లాట్లుగా చేసుకుంటున్నప్పటికీ నాలాకు మార్చుకోవడం లేదు. 10 గుంటల భూమి ఉంటే ఏడాదికి రూ.2,500 రైతుబంధు అందుతున్నది. దీంతో పాటు రూ. 5 లక్షల రైతుబీమా కవరేజీ వస్తున్నది. పైగా నాలా కన్వర్షన్ ఫీజులు కూడా తప్పించుకుంటున్నారు. తక్కువ విస్తీర్ణంలో ఉన్న ఆయా వ్యవసాయ భూముల్లో శ్రీగంధం, రెడ్ స్యాండిల్ మొక్కలు పెడుతాం. వాటితోనూ కొంతకాలానికి ఆదాయం వస్తుదంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిజినెస్ చేస్తున్నారు. పట్టణాల్లో ప్లాట్లకు ఎక్కువ ధరలు ఉండటం, కబ్జాలు ఉంటాయనే భయంతో చాలా మంది రోడ్లకు అనుకుని వ్యవసాయ భూములను గుంటల్లో కొనుకుంటున్నారు. భూమి సారవంతం లేకున్నా.. దారి క్లియర్గా ఉంటే కొనుడే. భూమి సారవంతమైందా. పంట పండుతుందా లేదా అనేది కాదు సదరు భూమి లిటికేషన్ లేకుండా రోడ్డు, క్లియర్ టైటిల్ ఉన్న సాగు భూమి మంచి ధరకు అమ్ముడవుతున్నది. నేతలు, వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఉన్న తోద్యోగులు, టీచర్లు, ఎన్ఆర్ఐలు వ్యవసాయ భూముల కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. పక్క భూములతో సంబంధం లేకుండా నేరుగా ప్లాటులోకి వెళ్లే భూములకు ఎక్కువ రేటు పెడుతున్నారు. లెక్కలు బయిటికి తీయాలి:వెంట మీది సిద్ధరాములు వ్యవసాయ అనుబంధ సాగు, ఇతర భూముల వినియోగంపై ఒక స్పష్టమైన విధానం ఉండాలి. లేదంటే వ్యవసాయ భూమి పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు పోయే ప్రమాదం ఉంది. దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించకుండా ఎంతసేపటికీ ఆదాయం ఎట్ల వస్తుందనేదనేది చూస్తు న్నారు. రికార్డుల్లో సాగు భూమి అనే ఉంటున్నది. అయితే అక్కడ ఇండ్లు కట్టరు.. సాగు చేయరు. ఎంత కాలం అలా ఎవుసం భూమిగా చూపిస్తరు. సాగు చేయకున్నా ఎకరాకు రూ. 5 వేల రైతు బంధు అందు తున్న వాటి లెక్కలు తీయాలి. జిల్లాలో వ్యవసాయ భూమి 5లక్షల 84 వేల ఎకరాలు సాగులో ఉన్నదంటున్నరు. అయితే భూమి వినియోగంపై ఒక స్పష్టమైన విధానం ప్రభుత్వానికి లేకపోతే.. పంటలు పండే భూములన్నీ భవిష్యత్ లో రియల్ వ్యాపారానికి మారుతాయి. ఒక గ్రామంలో ఎంత భూమిని వ్యవసాయేతర అవసరాలకు వాడాలనే దానిపై పాలసీ తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యకర్తలు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు ఆదివారం ఓటర్లను కోరారు.

## అవసరమేరకే యూరియా వాడాలి



**ఎరగట్ల, మార్చ్ 5 (యదార్థవాది)** ఆదివారం అనగా తేదీ 05.03.2023 నాడు ఏర్గట్ల ప్రాథమిక సహకార సొసైటీ నందు ఇరవై టన్నులయూరియా అదేవి ధంగా తాళ్ల రాంపూర్ సొసైటీ నందు ఇరవై టన్నుల యూరియా మార్క్‌ఫెడ్ నుంచిసరఫరా జరిగింద ని, మొత్తం మండలంలో 40టన్నుల యూరియా అందుబాటులో ఉందని భీంగల్ ఏడిఏ కాంపాటి మల్లయ్య తెలిపారు ఆదివారం నాడు ఏర్గట్ల సొసైటీని సందర్శించి యూరియా ఎంత మేరకు అవసరం ఉంటది అనిసొసైటీ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు, రైతులకు ఎంత మేరకు అవసరమో అంతే యూరియా తీసుకోవాలని సూచించారు, ప్రస్తుతం వరిపంట పొట్టదశలో ఉన్నది, యూరియా మరియు పొటాష్ ఎరువులు కలిపి చల్లడం వల్ల గింజ గట్టిపడి నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు, రైతులుఎక్కువమొత్తంలోయూరియా కొనుగోలు చేయడం మంచిది కాదన్నారు. పంట సమయాలకు అనుగుణంగా యూరియా వాడినట్లయితే మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు, ఎక్కువ వాడటం వల్లఅగ్గితెగులు ఆశిస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

### అలీ సాగర్ బోటింగ్ వద్ద పతంజలి యోగ కేంద్రం బాపునగర్ ఆధ్వర్యంలో మట్టి (మృతిక) స్థానం..



**ఎడపల్లిం, మార్చ్ 5 (యదార్థవాది):** ఎడపల్లి మండలంలోని అలీ సాగర్ లో ఆదివారం పతంజలి యోగ కేంద్రం ఆధ్వర్యంలో మట్టి (మృతిక)స్నానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే నే ఈ సంవత్సరం కూడా కార్యక్రమన్ని నిర్వహించారు. అలీ సాగర్ బోటింగ్ పాయింట్ దగ్గర పతంజలి యోగ కేంద్రం బాపునగర్ వారి ఆధ్వర్యంలో జిల్లా యోగ అధ్యక్షులు ఎ.ప్రభాకర్, యోగ గురువులు జిలకర కిషన్, యోగ శిక్షకులు ముద్ద ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పుట్ట మట్టి,ఆవు పేడ,,ఆవు మూత్రం, తులసి ఉత్తరేణి తంగేడు,కలబంద, తిప్పతీగ, వేపాకు, త్రిపుల చూర్ణం, గంధం, వంటి మూలికలను తెచ్చి నానబెట్టి, శరీరానికి పూసుకొని గంటసేపు ఉంచుకొని స్నానం చేసినట్లయితే, చర్మ వ్యాదులు దూరం అవుతాయని యోగా శిక్షకుడు సూర కిరణ్ తెలిపారు.

## ప్రమాదవశత్తు కెనాల్ లో పడి వ్యవసాయ కూలీ మృతి



**ఎడపల్లి, మార్చ్ 5 (యదార్థవాది):** ఎడపల్లి గ్రామానికి చెందిన అంబటి చిన్న సాయిలు, తండ్రి పేరు బాలయ్య, వయసు 48 సంవత్సరాలు, కులం రెడ్డి కా, ఇతను కూలి పని చేస్తాడు, ఇతనికి భార్య పిల్లలు ఎవరు లేరు. ఇతని భార్య నాలుగు నెలల క్రితం మే చనిపోవడం జరిగింది. ఇతడు ఇతను కూలీ నాలీ చేస్తూజీవించేవాడు. మొన్న సాయంత్రం పొలం దగ్గరికి వెళ్లి, బట్టలన్నీ, అక్కడ చెప్పులు వదిలిపెట్టి, పక్కనే ఉన్న కెనాల్ లో స్నానానికి వెళ్లి ప్రమాదవశత్తు చనిపోయినాడు అని వాళ్ళ అయిన నడిపి సాయిలు ఫిర్యాదు మేరకు నమోదు కేసు నమోదు తీసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎడపల్లి ఎస్సై పాండేరావు తెలిపారు.

## క్రీడలకు మానబిన్ ఫౌండేషన్ చేయూత




**సంగారెడ్డి, మార్చ్ 5 (యదార్థవాది):** ప్రతి విద్యార్థి క్రీడాలపై ఆసక్తిని కలిగి ఉండాలని మాన బిన్ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఎ ముఖీం అన్నారు. ఆదివారం మల్కాపూర్ రాయల్ ఫంక్షన్ హాల్ లో షోటకన్ కరాటే అసోషియేషన్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాన బిన్ ఫౌండేషన్ విద్యా వైద్యం ఆరోగ్యంకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. కరాటే శిక్షణ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తుందనీ అన్నారు. మనను మనం రక్షించు కొనుటకు కరాటే అవసరమని తెలిపారు. మానబిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో అడే క్రీడాకారులను ప్రోత్సాహిస్తమని అన్నారు. కరాటే పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థిలకు బెల్టు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ సి చెందర్, శంకర్ గౌడ్ శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో పశు వైద్యం



**ఎచ్చెర్ల, మార్చి 5 (యదార్థవాది)** లావేరు మండలం పెద్ద లింగాలవలస గ్రామంలో నెల్లి బలరాంలో ఆవుకు శస్త్ర చికిత్స నిమిత్తం లావేరు పిహెచ్సి డాక్టర్ గాయత్రి తక్షణం స్పందించి ప్రథమ చికిత్స చేశారు. సిజేరియన్ నిమిత్తం ఆవును సోమవారం శ్రీకాకుళం జిల్లా ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు లోకలాపు అప్పలనాయుడు డాక్టర్ గాయత్రి వెటర్నరీ అసిస్టెంట్ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించారు. తూర్పు గోదావరి జిల్లా రాజ మహేంద్రవరం నగరం తుమ్మలావ ప్రాంతానికి చెందిన గోపి శివ అనే 33 ఏళ్ల యువకుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషనే మార్గమని వైద్యులు అతడికి చెప్పారు పేద కుటుంబానికి చెందిన శివకు ఆయన మాతృమూర్తి వరలక్ష్మి కిడ్నీ దానం చేయడానికి ముందుకొచ్చారు. అయితే ఈ శస్త్ర చికిత్స ఎలా చేయించుకోవాలి,ఎక్కడ చేయించు కోవాలి తదితర అంశాలపై ఎటువంటి అవగాహన లేదని, పైపెచ్చు సామాన్య కుటుంబం కావడంతో అనేక ఇబ్బందులు పడుతూ ఏంచేయాలో పాలుపోని స్థితిలో కొట్టుమిట్టాడు తుండేవాడు. చివరకు శివమిత్రులు,పరిచయస్తుల సలహాతో ఆదివారం



రాజమ హేంద్రవరంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నివాసానికి వచ్చి ఆయనను కలిశారు. శివ సమస్యను విన్న ఎమ్మెల్యే రాజా చలించిపోయారు. వెంటనే తన వ్యక్తిగత సహాయకుని పిలిచి, శివకు శస్త్రచికిత్స అవసరమైన అన్ని ఏర్పాట్లుచేయాలని, విజయవాడలోని విజయ హాస్పటల్స్ లేదా ఎన్నారై హాస్పటల్స్ ను సంప్రదించి,కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ శస్త్ర చికిత్సకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఇల్లందులో ఇంటింటికి తెలుగుదేశం

**ఇల్లందు, మార్చి 5 (యదార్థవాది):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాని ఇల్లందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పట్టణంలోని 3వ వార్డు లో ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండిసంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని, అలాగే తెలంగాణ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రులు గా ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమాలను ప్రవేశపెట్టి ముందుకు తీసుకెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపి మహిళా నాయకులు బొందలి విజయ,ఆకుల వెంకటరత్నం, శాంతి,జ్యోతి, విరమ్మ,



కౌసల్య,ద్వాలి,కాగితంసుజాత,రోజా,సామ్రాజ్యం,టీడీపి సీనియర్ నాయకులు నూక వెంకటేశ్వర్లు,శ్యామ్ తీవరి,కంది రవి, గోగేలా రాజేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాటేలా రత్నాకర్,దాసరి గోపాలకృష్ణ, శ్రీవేద్, వాసం వినీత్, తదితరులు పాల్గొన్నారు.

# విలువలను నేర్పిస్తున్న శిశుమందిరాలు

**రాజేంద్రనగర్, మార్చి 5 (యదార్థవాది):** సరస్వతి శిశు మందిరాలు సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్నాయని విద్యార్థులకు విద్యతోపాటు విలువలను నేర్పించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో శిశుమందిరాల పాత్ర ఎంతో ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బిజేఎంసి పరిధిలోని శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయము శ్రీశారదా ధామం 39వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడినవి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీసరస్వతీ శిశు మందిరము హుజూరాబాద్ పూర్వ విద్యార్థి ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర వెనుకబడిన తరగతుల చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు స్థానిక శాసన సభ్యుడు ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. శ్రీ సరస్వతీ శిశుమందిరం పూర్వ విద్యార్థి వకుళాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ శిశు మందిరం పూర్వ విద్యార్థిగా శిశుమందిరము అందించిన సంస్కారం కారణముగానే తానూ ఇంతటి వాడనయ్యానని పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యుడు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తన కుటుంబములోని వారందరు శిశు మందిరములో చదువుకున్నారనీ అందుకు నేను గర్వ పడుతున్నానని పేర్కొన్నారు. శిశు మందిరాలు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను నేర్పించి ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దడంలో శిశు మందిరాలు చేస్తున్న కృషి హర్షించదగ్గర విషయం అన్నారు.ప్రధాన వక్తగా విచ్చేసిన విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర రెడ్డి మాట్లాడుతూ విద్యారంగములో సమాజములో విలువల నిర్మాణానికి శిశు మందిరాలు




దేశమంతటా నిర్వహించబడుతూ సమాజం చేత ప్రసంశలు పొందుతున్నాయనీ అనేక మంది మేధావులు విద్యావేత్తలు సామాజిక కార్యకర్తలు శిశు మందిరము వ్యవస్థలో భాగస్వామ్యం కావడం విశేషం అన్నారు. శిశు మందిరములో చదువుకున్న పూర్వ విద్యార్థులు శిశు మందిరములో నేర్చుకున్న సంస్కారమును సమాజానికి అందిస్తూ సమాజ కార్యములో భాగస్వామ్యం కావడం ప్రత్యేకత అన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవంలో శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయము శ్రీశారదాధామము అధ్యక్షులు గోకరి అర్జున్ గౌడ్ పాఠశాల కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ శ్రీసరస్వతీ విద్యా పీఠము భాగ్య నగర్ విభాగ్ కార్యదర్శి విరివింటి రవీంద్ర శర్మ యూఎస్ లో కంప్యూటర్ ప్రొఫెసర్ గా సేవలు అందిస్తున్న డాక్టర్ జయంతి ప్రసాద్ స్థానిక కార్పొరేటర్ బుర్ర భూపాల్ గౌడ్ పాల్గొన్నారు.

# అల్ట్రాసౌండ్ పరీక్షలతో.. శిశువుల ఆరోగ్యం పదిలం

### ప్రసవ వైద్య నిపుణులు డాక్టర్ రబియా రఫత్



**తాండూరు, మార్చి 5 (యదార్థవాది)** ప్రస్తుత ఆధునిక యుగంలో వైద్య విజ్ఞానం అభివృద్ధి చెందిందని, అల్ట్రాసౌండ్ వైద్య సేవలు గర్భిణీ మహిళలకు వరంగా సేవలు అందుతాయని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ రాబియా రఫత్ వెల్లడించారు. తాండూరు పట్టణ పరిధిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా వారు అల్ట్రాసౌండ్ ప్రాముఖ్యతను గురించి క్షుణ్ణంగా వివరించారు. గర్భిణీ మహిళ కడుపులో ఉన్న శిశువు అంతర్గత ఆరోగ్య వివరాలు, పిండం ఆరోగ్య పరిస్థితులు, గర్భస్థ శిశువు శ్వాస, కదలికలు, గుండె స్పందన, తదితర శిశు ఆరోగ్య విషయాలు తెలుస్తాయని తెలిపారు. పిండం గర్భంలో ఉన్నది లేనిది కనుగొనడం, గర్భస్థ శిశువు అవయవ లోపాలు ఉంటే గుర్తించడం, గర్భంలో కవలలు ఉన్నారా, ఇంకా అధిక శిశువులు ఉన్నారా, గర్భస్థ శిశువుకు ఉండే జన్యు లోపాలు, గర్భస్థ శిశువుకు అంతర్గతంగా శారీరకంగా ఉండే అనేక విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. గర్భం దాల్చిన మహిళ ప్రసవం అయ్యేవరకు మూడుసార్లు అల్ట్రా సౌండ్ స్కానింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. మొదటిసారి స్కాన్.. గర్భం దాల్చిన 6 వారాల నుంచి, 12 వారాలలోపు స్కానింగ్ చేపించుకోవాలన్నారు. దీనినే డేటింగ్ స్కాన్, వయాబిలిటీ డేటింగ్ స్కాన్ అంటారని పేర్కొన్నారు. రెండవసారి ఐదో నెలలో టిఫా స్కానింగ్ చేపించుకోవాలి. (గ్రోత్ స్కాన్) శిశువు అభివృద్ధి తెలుస్తుందన్నారు. మూడోసారి, 7వ నెల నుంచి తొమ్మిదవ నెలలోపు స్కానింగ్ చేపించుకోవాలి. మొదటి స్కాన్ ఫలితాలు పిండం గర్భసంచిలో ఉందా బయటి భాగం లో ఉందా, ప్రసవ తేదీ, మల్టిపుల్ ప్రెగ్నెన్సీ తెలుస్తుంది. శిశువు గుండె నిర్మాణం, శిశువు గుండె నిర్మాణం కాకపోతే గర్భస్రావం చేయడానికి తెలుస్తుంది. గర్భాశయ సమస్య, అండాశయం సమస్య ఉంటే ముందే గుర్తించగలుగుతాం. టీఫా స్కానింగ్ శిశు ఆరోగ్యం క్షుణ్ణంగా గుర్తించగలుగుతాం, మాయా ఎక్కడుందో తెలుస్తుంది. ప్రసవ తేదీ తెలుస్తుంది. గ్రోత్ స్కాన్.. బరువు వల్ల శిశువు అభివృద్ధి చెందుతుందా లేదా తెలుస్తుంది. ఉమ్మనీరు, మాయ స్థితి, శిశువు హుషారుతనం, గుర్తించగలుగుతాం. ఫీటల్ డోప్లర్.. శిశువు బొడ్డు నరాలు, మెదడు నరాలు ఆరోగ్యం తెలుస్తుంది. ఉమ్మనీరు తక్కువ ఉంటే, శిశు అభివృద్ధి తక్కువగా ఉంటుంది. వారానికోసారి మళ్లీ స్కానింగ్ చేయవలసి ఉంటుంది. సాధారణ ప్రసవం చేయాలా, శస్త్ర చికిత్సతో ప్రసవం చేయాలా అనేది తెలుస్తుంది అన్నారు. మహిళా గర్భం దాల్చిన తర్వాత ప్రసవం అయ్యేవరకు తప్పనిసరిగా మూడుసార్లు స్కాన్ చేసుకోవడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. దీంతో తల్లి శిశువు ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు.

# వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

### శంకరంపేట విద్యుత్ అధికారి పై ఎంపీపీ శ్రీనివాస్ ఆగ్రహం.

**పెద్ద శంకరంపేట, మార్చి 5 (యదార్థవాది) :** అధికారులు ప్రజాప్రతినిధులు కలుపుగోలుగా అభివృద్ధికి కృషి చేయాలి అని పెద్ద శంకరంపేట మండలం విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో పాటు మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ తో పాటు విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై మండల సభ్యులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలలో సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు ఇచ్చిన వారి పనులు మాత్రమే చేస్తున్నారని సభా దృష్టికి తీసుకువచ్చారు. ఇష్టా రీతిగా గ్రూపులుగా సిబ్బంది వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులను గురిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.మన ఊరు మనబడి పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్లకు అధికారులకు ఎంపీపీ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ



క్షేత్రస్థాయిలో మాత్రం అంగన్వాడి ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని ఎంపీపీ ఆగ్రహించారు.మార్చి చివరి తేదీ లోపు గ్రామాలలో అన్ని పనులు పూర్తి చేసుకోవాలని. బిల్లులు ప్రభుత్వ మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాధాన్యత అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా. ఎంపిటిసిలు దత్తు స్వప్న రాజేశ్వర్ కో ఆప్షన్ సభ్యులు యదుల్. సర్పంచులు కుంట్ల రాములు సుధాకర్ అంజిరెడ్డి అనంతరావు. ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కోరుకొండ, మార్చి 5 (యదార్థవాది) :** గోదారి పరిసర ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య నిర్ధారణ పరీక్షలు అందించాలనే లక్ష్యంతోనే ఆర్కిడ్ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ స్థాపించడం జరిగిందని తూర్పుగోదావరిజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులుజక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరం స్టేడియం రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కిడ్ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేజక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ వ్యాధికి సంబంధించి రోగనిర్ధారణ అనేది చాలా ముఖ్యమైన విషయమని,అన్నీ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ఈ సెంటర్ నందు నిర్వహించి ఖచ్చితంగా రిపోర్టులు డాక్టర్ల పర్యవేక్షణలో అందించడం జరుగుతుందన్నారు. ఆర్కిడ్ స్కాన్స్ అండ్ డయాగ్నోస్టిక్స్ వ్యవస్థాపకులైన అరుణా హాస్పిటల్ అధినేత డాక్టర్ వాసిరెడ్డి శాంతరామ్, డా.ఉమాలక్ష్మి కుమారులు డా.వాసిరెడ్డిఅరుణ్,డా.వాసిరెడ్డికీర్తి,డా.పిల్లారిశెట్టిశశాంక్, అభినంద నలు తెలియజేశారు.

## అంబర్ పేటలో మాదిగల సంగ్రామ యాత్ర



**అంబర్ పేట, మార్చ్ 5 (యదార్థవాది):** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణమాదిగఆదేశానుసారంఅంబర్‌పేట నియోజికవర్గ ఇన్చార్జి బడుగుల బాలకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మాదిగల సంగ్రామ పాదయాత్రఆదివారం ప్రారంభమైంది. రఘునాథ్ నగర్ నుండి ప్రారంభమైన యాత్ర దుర్గా నగర్ బస్తీకి చేరుకుంది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని మోడీ సర్కార్ పై మాదిగ ప్రజలు మరో యుద్ధానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 3నవిజయవాడ, హైదరాబాద్ జిల్లా బిజెపి రాష్ట్ర కార్యాలయం ముందు మహాధర్నానిర్వహిస్తున్నట్లుతెలిపారు. ఏప్రిల్4న హైదరాబాద్ నగర ముట్టడి కార్యక్రమాన్ని వేలాదిమంది ప్రజలతో విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాధితులను పరామర్శించిన దేవాలయ అధికారులు



**కోరుకొండ, మార్చి 5 (యదార్థవాది) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవములో రథచక్రాలు కాళ్లపై నుండి వెళ్లిన సంఘటనలో గాయపడిన క్షతగాత్రులను అన్నవరం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రమేష్ బాబు వారి సిబ్బంది, అలాగే అన్నవరం ట్రస్ట్ బోర్డు సభ్యులు తాడి రజిని హరిచంద్ర ప్రసాద్ రెడ్డి తదితరులు చికిత్స పొందుతున్న నాగబాబును ఆసుపత్రుల్లో పరామర్శించారు. అన్నవరం దేవస్థానం తరుపున కాపవరపు నాగబాబు కుటుంబాన్ని పై అధికారులతో మాట్లాడి తగిన ఎక్స్ గ్రేసియా అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

### పాలమూరు ఎత్తిపోతలను.. సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**తాండూరు, మార్చ్ 5 (యదార్థవాది)** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలమూరు రంగారెడ్డి నిర్మాణంలో ఉన్న ఎత్తిపోతల ప్రాజెక్ట్ ని చూడడానికి తరలి వెళ్లారు.

## మాదిగ సంక్షేమ సంఘం కార్యవర్గం

### మాదిగ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్



**వేములవాడ, మార్చి 5 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి లో మాదిగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికల జరిగాయి. గుడిసె సదానందం ఎన్నికల అధికారిగా వ్యవహరించి, వారి అధ్వర్యంలో పటిష్టంగా ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని సంఘసభ్యుల సమక్షంలో ఘనంగా ఎన్నుకున్నారు. నూతన మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గుడిసె మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా గుడిసె క్రాంతి కుమార్, గుడిసె పెద్ద మనోజ్, గుడిసె పవన్ కుమార్, ప్రధానకార్యదర్శి గా గుడిసె తుమ్మల్ల ప్రవీణ్, కోశాధికారిగాగుడిసెదాసు,సంయుక్త కార్యదర్శులుగా గుడిసె నర్సయ్య, లింగాల మనోజ్ లను,తదితర సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్మాట్లాడుతూ నాపైఉన్నవిశ్వాసంతో నన్నుఅధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకుసభ్యులందరికీ కృతజ్ఞతలుతెలియజేసి, మాదిగసామాజిక ఐక్యతకు, సంక్షేమానికి కృషి చేస్తానని,ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా సహకారం అందించినందుకు గుడిసె సదానందంకు కృతజ్ఞతలను గుడిసె మనోజ్ కుమార్ తెలిపారు.

**నర్సాపూర్ మార్చి 5 (యదార్థవాది)** విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధికార ప్రతినిధి రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఎస్సై శివ కుమార్ హాజరై విధ్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియెట్ అనేది కీలకా దశ అని అన్నారు. అనంతరం కలశాల చెర్మెన్, టిపిసిసి అధికార ప్రతినిధి అంజనేయులు గౌడ్ మాట్లాడుతు పరీక్షల సమయంలో ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కలశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అని విధ్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పృధ్విరాజ్ గౌడ్, ప్రిన్సిపాల్ రాజు గౌడ్, అధ్యాపక బృందం శివ ప్రసాద్, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**నర్సాపూర్ మార్చ్ 5 (యదార్థవాది)** నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని శివ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణం కు నర్సాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్ గౌడ్ 51 వేల విలువ చేసే ఇసుకను విరాళంగా అందచేశారు. తన వంతు సహాయంగా ఆలయ నిర్మాణాలతో పాటు పేదవారికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా తనవంతుగా సహాయంగా అభివృద్ధి పనులు చేస్తూ గ్రామాన్ని అభివృద్ధి దశలో ముందుకు తీసుకెళ్తున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అశోక్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ , భూమా గౌడ్, కిష్టా గౌడ్, వెంకటేష్ , ఏర్ల శేకర్ ,కట్ట యాదగిరి, చిన్న చింత కుంట పద్మశాలి గ్రామ కమిటీ అధ్యక్షులు మునిగంటి రమేష్ లు పాల్గొన్నారు .

## మృతురాలి కుటుంబానికి సాయం



**చిన్నంబావి మార్చి 5 (యదార్థవాది)** చిన్నంబావి మండలం వెలగొండ గ్రామానికి చెందిన దేవనికాల చంద్రమ్మ శనివారం అకాల మరణం చెందడం జరిగింది.ఈ మరణవార్తను తెలుసుకున్నటువంటి కొల్లాపూర్ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు కృష్ణారావు ఆదేశాల మేరకు చనిపోయినటువంటి చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వాళ్లకి మనో ధైర్యాన్ని ఇచ్చి ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఎంపీటీసీ మహాదేవ్ గౌడ్ , మాజీ సర్పంచ్ వసంత లక్ష్మి నాగరాజు, నాలుగోతుల నాగరాజు , వీరస్వామి తదితరులు వారి కుటుంబ సభ్యులకి సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు.

## నందిగామలో మల్లన్న జాతర



**పటాన్ చెరు మార్చి5 (యదార్థవాది)** పటాన్ చెరు మండలం నందిగామ గ్రామంలో నిర్వహిస్తున్న మల్లన్న జాతరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ హాజరవడంతో నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎక్కడికి వెళ్లిన మంచి ఆదరణ చూపుతున్నారని వారిని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.వారి అభిమానాన్ని చూరగొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాంటి వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలిపారు. ఎక్కడికి వెళ్ళినా అందరూ తమ మనిషిగా ఆదరిస్తున్నారని, వారి మనిషిగానే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ,ఉప సర్పంచ్ పల్లె శాంతమ్మ శ్రీశైలం, మల్లేష్, బీరప్ప, జంగయ్య, రాములు, మహేష్, ఆంజనేయులు, లక్ష్మణ్, ప్రభు, వెంకటేశ్, మోహన్, ఈశ్వర్,శివ,భాస్కర్,గ్రామ పెద్దలు, యాదవ సంఘం సభ్యులు, ఎన్.ఎం.ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల రాజాకు నీరుకొండ నివాళి



**కోరుకొండ మార్చ్ 5 (యదార్థవాది)** ఆకస్మికంగా మృతి చెందిన ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వరుపుల రాజా గుండెపోటుతో నిన్న రాత్రి మృతి చెందిన ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల సభ్యులు నీరుకొండ వేరన్న చౌదరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుపుల రాజా ప్రజలతో మమేకమైన నాయకుడని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల డిసిసిబి చైర్మన్ గా ఎనలేని సేవలు అందించారని, అటువంటి వ్యక్తి చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి నీరుకొండ వీరన్న చౌదరి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పట్టణంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర రావుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు అనంతరం తొర్రూరు పట్టణ అభివృద్ధి మీద సంబంధిత అధికారుల తో సమీక్ష నిర్వహిస్తారు. తర్వాత కనీవినీ ఎరగని రీతిలో 20 వేల మంది మహిళలతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ లో కేటీఆర్ పాల్గొని మాట్లాడతారు. అలాగే అదే రోజు కేటీఆర్ నోట డ్వాక్రా మహిళలకు ఓ శుభ వార్త చెప్పే అవకాశం ఉందని,ఈ సభ ఏర్పాట్లపై పాలకుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో తొర్రూరు లోని మిషన్ భగీరథ అతిథి గృహంలో ఆదివారం సమీక్షించారు. అనంతరం పార్టీ నేతలు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. అలాగే అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి, హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి ఎర్రబెల్లి పరిశీలించారు. కేటీఆర్ సభ విజయవంతానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కేటీఆర్ రాక సందర్భంగా తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల విషయమై, వివిధ అంశాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో చర్చించారు. అధికారులు, పార్టీ శ్రేణులకు అంశాల వారీగా బాధ్యతలు అప్పగించారు. వారి వారి బాధ్యతలు సరిగా నిర్వర్తించడం తో పాటు, పూర్తిగా తొర్రూరు లోనే ఉండి, కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని



మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుచే ప్రారంభోత్సవాలు, బహిరంగ సభ ఉన్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులకు తగు సూచన సలహాలు చేశారు. ఆర్ అండ్ బి శాఖ సమిష్టితో పోలీస్ యంత్రాంగం బందోబస్తుకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని, బార్కెట్స్ స్టాల్స్ మహిళలకు అందచేయుటకు కుట్టు మిషన్ల వేదికల అలంకరణ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శరత్చంద్ర పవర్ డిఆర్డిఓ సన్యాసయ్య , ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్, మున్సిపల్ ఈ ఈ రంజిత్, ఆర్డిఓ రమేష్ తహసిల్దార్, ఎంపీడీవో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్



పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్,మార్చి 5 (యదార్థవాది)** ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఎదిగిన భారత రాష్ట్ర సమితి భవిష్యత్తులో దేశ రాజకీయాల్లోనూ కీలక పాత్ర పోషించనుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.శనివారం రాత్రి అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీరంగూడ రజక సంఘం అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో యువకులు,మహిళలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ14 సంవత్సరాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణను నేడు దేశానికి ఆదర్శంగా నిలిపిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.ఆయన నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు సైతం అభినందించే విధంగా అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేకంగా రజకుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని తెలిపారు. నియోజకవర్గంలో ఈ రజకుల సంక్షేమం కోసం మినీ ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,భారత రాష్ట్ర సమితి నాయకుడు గూడెం మధుసూదన్ రెడ్డి,పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మసీదు రామాలయం నిర్మాణ పనులకు భూమి



**అమీన్ పూర్ మార్చి5 (యదార్థవాది)** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో మసీదు, రామాలయం భూమి పూజ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం 8వ వార్డు వెంకట రమణ కాలనీలో కోటి 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్లు,కమ్యూనిటీ హాల్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటించాలని కోరారు. నియోజకవర్గంలో కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రార్థన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు వందల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. నాడు బిందెడు నీళ్ల కోసం రోజులు తరబడి వేచి చూసే అమీన్పూర్ ప్రజలకు ప్రతిరోజు రక్షిత మంచినీరు అందిస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి,ఆయా అవార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో వార్షిక లక్ష్యాన్ని సాధించాం

**ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు**



**ఇల్లందు, మార్చి 5 (యదార్థవాది)** సింగరేణి ఇల్లందు ఏరియా లోని జి.యం కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఏరియా జియం ఎం.షాలెం రాజు ముఖ్య అతిధి గా పాల్గొనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2022-23 వార్షిక సంవత్సరానికి గాను నిర్దేశించిన 45 లక్షల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంతో పాటు ఉత్పత్తిలో ముందంజలో ఉందని,ఏరియాలోని ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు సాగడంతో,నిర్దేశిత ఉత్పత్తి సాధ్యమవుతుందని, సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు నిర్దేశించినటువంటి వార్షిక లక్ష్యాన్ని, ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగడంతోనే ఆర్థిక సంవత్సరానికి 27 రోజుల ముందే సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. లక్ష్య సాధనలో ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు పోవడం,ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ఎటువంటి సమస్యలు లేకుండా ఉత్పత్తి సాధించడంలో ఉద్యోగులు,అధికారులు,కార్మిక సంఘం నాయకుల కృషి ఎంతో ఉందన్నారు.ఒకే కుటుంబం,ఒకే లక్ష్యం,ఒకే గమ్యం అను నినాదంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్నామని,వార్షిక లక్ష్యం సాధించడం కోసం కృషి చేసిన అధికారులకు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.

# స్వరూప్ నగర్ సమస్యలు పరిష్కరించండి

*** ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి విజ్ఞప్తి**

**హబ్సిగూడ, మార్చ్ 5 (యదార్థవాది)** హబ్సిగూడ లోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి కాలనీ సమస్యలు సీసీ రోడ్డు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీరు, సమస్యలు పరిష్కరించారని వినతి పత్రం అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు శివప్రసాద్ , మెరుగు కృష్ణ, గార్లపాటి మహేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి , శంకర్ , ప్రవీణ్, శ్రావణ్ కుమార్ ,లక్ష్మీపతి, ప్రసన్నరాజు రాజిరెడ్డి, నాదం ,భారత్ కాలనీ వాసులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,



చుకుని ఆదివారం త్యాగరాయగాన సభ లో బ్రాహ్మణ ఐక్య వేదిక వారు శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి సంధ్యారాణి ని వనితా శక్తి పురస్కారంతో సత్కరించటం జరిగింది.సమాజం కోసం ఆమె పడే తపన,సమాజానికి తనవంతుగా ఏదైనా చేయాలనే ఆరాటం,ఒంటరిగా ఆమె చేస్తున్న అనేక సేవకార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తి అని బ్రాహ్మణ ఐక్య వేదిక వారు ప్రశంసించారు.
హైదరాబాద్ మార్చి 5 (యదార్థవాది)

## భద్రతా వైఫల్యంతోనే రథం ప్రమాదం

**టిడిపి బీసీ నాయకులు బర్ల బాబురావు**



**కోరుకొండ మార్చి 5 (యదార్థవాది)** కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవములో రథం వద్ద ఇరువురు భక్తులు గాయపడడం భద్రతా వైఫల్యమని టిడిపి బీసీ నాయకులు బర్ల బాబురావు ఆరోపించారు. రథం రిపేర్ చేస్తున్న కార్మికులను ముందు రోజు తను భద్రతాపరమైన చర్యలపై వారితో చర్చడం జరిగిందని బాబురావు అన్నారు. ప్రతి చక్రానికి ఇద్దరు ఉంటామని, ఆరు చక్రాలకు కలిపి 12 మంది ఉంటామని, రథం ఆపడం వరకు మా బాధ్యత ఉంటుందని కార్మికులు తెలిపారు. అని వివరించారు. భక్తులను రద్దీలో అదుపు చేయవలసింది పోలీసు వారే అని కార్మికుల స్పష్టంగా చెప్పడం జరిగిందని బర్ల బాబురావు తెలిపారు. ఎంతో ప్రసిద్ధి చెందిన కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవానికి ప్రముఖుల హాజరవ్వడంతో పైగా రాష్ట్ర హోంమంత్రి రావడంతో పోలీసు వారు ఎక్కువగా వారి భద్రతకు ప్రాముఖ్యత ఇచ్చారని ఆయన అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి గాయపడి ఆదరణ కోల్పోయి ఇరువురు కుటుంబాలకు పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేయాలని ఇరు కుటుంబాలను పెద్ద మనసుతో ప్రభుత్వం ఆదుకోవాలని బర్ల బాబురావు డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నర్సాపూర్ మార్చి 5 (యదార్థవాది)** 2006-2007 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా ఆదివారం వేదికగా ఒకటయ్యారు. 17 సంవత్సరాలుగా ఒక్కొక్కరు ఒక్కోస్థాయిలో స్థిరపడి విధులు నిర్వహించుకుంటున్నారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడంతో చిన్ననాటి స్నేహం ఆటపాటల గురించి కబుర్లు చెప్పుకొని ఆత్మీయ సమ్మేళనంలో ముచ్చటించారు. ఇలాగే ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా ఉంటూ స్నేహభావంతో ఉండాలని సభలో చర్చించుకున్నారు. పదవ తరగతిలో చదువు చెప్పిన గురువులను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక స్థాయిలో స్థిరపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

## కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన మంత్రి



**కీసర, మార్చి5 (యదార్థవాది)** నాగారం మున్సిపల్ పరిధి 15వ వార్డు లోని ఈస్ట్ గాంధీనగర్ కాలానికి చెందిన యుటిలిటీ స్థలంలో కాలనీవాసులు, దాతల సహాయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవానికి కాలనీవాసుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి లతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, కో -ఆప్షన్ ఆదం షఫీ,మాజీ ఎంపీపీ స్వప్న టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తేల శ్రీధర్,నిమ్మల శ్రీను, శ్రీకాంత్ యాదవ్ సాయినాథ్ గౌడ్,ఈస్ట్ గాంధీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో స్థానిక కాలనీ అధ్యక్షులు నాంచారి కృష్ణారెడ్డి, శ్రావణ్ లింగారెడ్డి, జస్వంత్ సింగ్, మూర్తి ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు కిలారి శ్రీనివాస్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

